జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శుక్రవారం 27, మార్చి, 2026 | 11 పేజీలు

## వేములవాడలో శ్రీరామ నవమి వేడుక




వేములవాడ,మార్చ్26:ప్రజాజ్యోతి : వేముల వాడ పట్టణంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం లో ప్రతి ఏటా శ్రీరామనవమి ఉత్సవాలు జరుగుతాయి శివాలయంలో వైష్ణవ సంప్రదాయం ప్రకారం ఉత్సవం జరగడం ఒక విశిష్టత ఈ కార్యక్రమానికి తండోపతండాలుగా జనము వస్తారు చాలామంది రాజన్న వద్ద రాజన్న ను భర్త గా స్వీకరించడం చేయించుకున్న వారు కల్యాణంలో పాల్గొని రాజేశ్వరి స్వామిని భర్తగా స్వీకరించి జీవిస్తారు ప్రతి సంవత్సరం వచ్చి ఉత్సవంలో పాల్గొంటారు. తరతరాలుగా వస్తున్న ఆచారం ప్రకారం రోజురోజుకు భక్తుల నమ్మకం పెరుగుతున్నది రాజన్న పేదల దేవుడు అని పేరు ఏళ్ళినాడు కుల మతాలక తీతంగా రాజన్న దర్శించుకునే భక్తుల సంఖ్య ప్రతియేట పెరుగుచున్నది.



### భద్రాద్రి తరహాలో

## సీతారాముల కల్యాణానికి భారీ ఏర్పాట్లు

ముస్తాబైన మహాశక్తి ఆలయం

25 వేల మందికి అన్నప్రసాదం, మజ్జిక





కరీంనగర్ బ్యూరో,మార్చి 26 (ప్రజాజ్యోతి ) శ్రీరామ నవమి సందర్భంగా కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయంలో సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని భద్రాచలం తరహాలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేపట్టారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలకు వేలాది మంది భక్తులు హాజరవుతారని అంచనా.తెలుగు రాష్ట్రాల్లో శ్రీరామ నవమి వేడుకలు అంటే ముందుగా గుర్తుకొచ్చేది భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం. అదే స్థాయిలో కరీంనగర్‌లో కూడా ఈ వేడుకలను నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు.

2లో



## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

కథలాపూర్, మార్చి 26(ప్రజాజ్యోతి): కథలాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ బి.ఎస్ లత ఆర్డీఓ జీవాకార్ తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో జరుగుతున్న పరిపాలనా పనితీరును సమీక్షిస్తూ, భూసంబంధిత రికార్డుల నిర్వహణపై ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్, సాదాబైనామా, భూ భారతి ఫైళ్లను సవివరంగా పరిశీలించారు. రికార్డుల నమోదు విధానం, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ప్రజలకు అందుతున్న సేవలపై అదనపు కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూ, భూ సంబంధిత వ్యవహారాల్లో పారదర్శకత, ఖచ్చితత్వం చాలా ముఖ్యమని ప్రజలు ఇబ్బందులు పడకుండా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, సాదాబైనామా, భూ భారతి ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అలాగే ఎస్. ఐ.ఆర్ మ్యాపింగ్ పనులను వేగవంతం చేసి, ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఎమ్మార్వో రమేష్ గౌడ్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు మొలంగూర్ వాసులు వినతి

### ఖిల్లాను కాపాడండి... కబ్జాలు ఆపండి



2లో



శంకరపట్నం: మార్చి 26 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామానికి రావాల్సిందిగ వినూత్నంగా ఆహ్వాన పత్రికచారిత్రాత్మక ఖిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అభ్యర్థనపర్యాటక కేంద్రంగా మార్చాలని ప్రతిపాదనకలెక్టర్ స్పందనపై గ్రామస్తుల ఆశలు చారిత్రక ప్రాధాన్యత కలిగిన మొలంగూర్ ఖిల్లా అభివృద్ధి, గ్రామ భూసమస్యల పరిష్కారం కోసం గ్రామస్తులు మరోసారి కదిలారు. మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన ప్రజలు, తెలంగాణ జన సమితి నాయకులు కలిసి జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రకు ఆహ్వాన పత్రిక అందజేసి గ్రామ సమస్యలను వినిపించారు. ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, గ్రామంలో పెరుగుతున్న భూకబ్జాలను అరికట్టాలని ప్రధానంగా కోరారు.



2లో

## డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 112మంది మందు బాబులకు జరిమానాలు : సి.ఐ వీరప్రసాద్

వేములవాడ,మార్చ్,26:ప్రజాజ్యోతి : వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 112 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు ఈరోజు కోర్టులో ప్రవేశపెట్టగా 86 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు, 26 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ఎస్.ఐ రామ్మోహన్ , ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.

## భక్తిశ్రద్ధలతో సీతారాముల నామకరణ మహోత్సవం



కరీంనగర్ టౌన్,మార్చి 26 (ప్రజాజ్యోతి ) : నగరంలోని భగత్ నగర్ హెలిప్యాడ్ గ్రౌండ్ సమీపంలో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గురువారం నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా సీతమ్మ, శ్రీరాముల వారికి నామకరణ మహోత్సవం, నక్షత్ర హోమం, పసుపు దంచుట, తలంబ్రాలు కలుపుట వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి అపర్ణ, ఆమె భర్త సునీల్ రావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పసుపు దంచి, తలంబ్రాలు కలిపే సేవలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. దేవస్థానంలో జరుగుతున్న ఈ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజలు నిర్వహిస్తున్నారు.

## డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 112మంది మందు బాబులకు జరిమానాలు : సి.ఐ వీరప్రసాద్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కనగర్తిలో వడదెబ్బతో ఉపాధి హామీ కూలీ మృతి

**కొనరావుపేట, మార్చి.26(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం కనగర్తి గ్రామనికి చెందిన పులి రవి,(38)గురువారం ఉపాధి హామీ పనులకు వెళ్లి పనిచేస్తున్న సమయంలో తీవ్ర వడదెబ్బకు గురయ్యాడు.తన తోటి ఉపాధి కూలీలు వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించిన మార్గమధ్యంలోనే మృతి చెందాడు.మృతునికి భార్య నిర్మల,ఒక చిన్న పాప ఉన్నారు.కాగా ఆరు నెలల క్రితం అతని కూతురు మృతి చెందడంతో కుటుంబం ఇప్పటికే విషాదంలో ఉండగా ఇప్పుడు రవి మరణంతో ఆ కుటుంబం మరింత దుఃఖంలో మునిగిపోయింది ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది స్థానికులు ప్రభుత్వాన్ని బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరారు.



## రాయికల్ మండలంలో మహిళా సంఘ భవనాలకు శంకుస్థాపనలు





### అభివృద్ధి, సంక్షేమం పై ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హామీ

**రాయికల్, మార్చి 26 (ప్రజా జ్యోతి)** జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి దిశగా మరొక కీలక అడుగు పడింది. రాయికల్ మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం రూ.70 లక్షల వ్యయంతో మహిళా సంఘ భవనాల నిర్మాణాలకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శంకుస్థాపనలు చేశారు. కిష్టంపేట గ్రామంలో రూ.20 లక్షలతో రెండు భవనాలు, భూపతిపూర్‌లో రూ.20 లక్షలతో రెండు, వడ్డే లింగాపూర్‌లో రూ.10 లక్షలతో ఒకటి, వడ్డెర కాలనీలో రూ.10 లక్షలతో ఒకటి, చర్ల కొండాపూర్‌లో రూ.10 లక్షలతో ఒకటి చొప్పున భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో 60కి పైగా మహిళా సంఘ భవనాలు మంజూరు కావడం గర్వకారణమని తెలిపారు. మహిళా సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, మహిళల బ్యాంకు రుణాలపై రూ.1300 కోట్ల వడ్డీని ప్రభుత్వం భరించిందని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రేషన్ కార్డులు వంటి పథకాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పేదలకు మెరుగైన వైద్యం అందుతోందన్నారు. జగిత్యాలలో అత్యధిక పల్లె దవాఖానాలు మంజూరు కావడం జరిగిందని, రూ.235 కోట్లతో 450 పడకల ఆసుపత్రి ఏర్పాటు జరుగుతోందని చెప్పారు. ప్రభుత్వంతో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని,ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు మంజూరు కాగా, జగిత్యాలకు 3500,రాయికల్ మండలానికి 911 ఇళ్లు కేటాయించబడినట్లు తెలిపారు.రైతు భరోసా,రుణ మాఫీ,వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. టాటా సంస్థ సహకారంతో ఏర్పాటు కానున్న అడ్వాన్స్డ్ టెక్నికల్ సెంటర్ ద్వారా యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.రాయికల్ పట్టణంలో రూ.7 కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మండలంలో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, ఎమ్మార్వో నాగార్జున, ఎంపీ ఓ సుష్మా, ఏఈ ప్రసాద్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచులు,ఉప సర్పంచులు, స్థానిక నాయకులు,అధికారులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడలో శ్రీరామ నవమి వేడుక

మొదటి పేజీ తరువాయి

దానికి అనుబంధంగా ప్రభుత్వం వారు ఆలయాన్ని విస్తరణ పనులు చేపట్టి అభివృద్ధి చేయుచున్నారు శ్రీరామనవమి కార్యక్రమంలో అందరూ పాల్గొని జీవితాన్ని తరింప చేసుకుంటున్నారు. వేములవాడ రాజన్న దర్శనానికి చుట్టుపక్కల రాష్ట్రాలు చత్తిస్ గడ్ మహారాష్ట్ర నుండి ఎక్కువ ప్రజలు వచ్చి దర్శించుకుంటారు ఈ పుణ్య క్షేత్రంలో చాళుక్యుల కాలం నుండి భగవంతుని ఆశీర్వాదం కొరకు తరతరాలుగా వస్తు స్వామివారి దీవెనలు తీసుకొనుచున్నారు పేదల పెన్నిధి అయిన రాజన్నకు అతి ముఖ్యంఅయినది కోడెమొక్కు శివనామ స్మరణ పాటు హరిహర హరిహర నామస్మరణ చేయు భక్తులు అధికం ఈ దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామి బాలరాజేశ్వర స్వామి కాలభైరవ స్వామి దక్షిణామూర్తి శ్రీ సీతారామచంద్రమూర్తి శ్రీకృష్ణమూర్తి శ్రీ అనంత పద్మనాభ స్వామి బాల త్రిపుర సుందరి దేవి మహిషసుర మర్ధిని సోమేశ్వరస్వామి నగరేశ్వర స్వామి నాగేశ్వర స్వామి వారు ఉన్నారు దేవాలయాల చరిత్రలో అతి ముఖ్యమైన విశేషం ఇక్కడ ఇ న్ని దేవతలు దేవుళ్ళు ఉండడం విశేషం ప్రతి దేవునికి పండుగల రోజులలో విశేష పూజలు జరగడం ఆనవాయితీ ప్రజలందరూ నమ్మకంతో భక్తితో నమ్మినవారికి కొంగు బంగారం గా ఆదుకొనుచున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో సీతారాముల కళ్యాణ వేడుకలు చూసితరించండి



## భద్రాద్రి తరహాలో సీతారాముల కల్యాణానికి భారీ ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

విస్తృత ఏర్పాట్లుమహాశక్తి ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. విశాలమైన పెళ్లి పందిరి ఏర్పాటు చేసి, భక్తులు వీక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్లు అమర్చారు. వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు, కూలర్లు ఏర్పాటు చేశారు.దాదాపు 25 వేల మంది భక్తులకు సరిపడా అన్నప్రసాదం సిద్ధం చేస్తున్నారు. మూడు రకాల కూరలు, సాంబార్, పులిహోర, పెరుగు, స్వీట్లు వంటి వంటకాలతో ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేశారు. భక్తులు సౌకర్యవంతంగా భోజనం చేసేందుకు ఐదు స్టాల్స్ ఏర్పాటు చేశారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మజ్జిగ, మంచినీరు అందుబాటులో ఉంచారు. వేద పండితుల ఆశీర్వచనాలతో తలంబ్రాలు పంపిణీ చేయనున్నారు. అర్చకులు ప్రతి ఘట్టాన్ని భక్తులకు అర్థమయ్యేలా వివరిస్తారు. శ్రీరామ నవమి రోజున ఉదయం 9 గంటల నుంచి సీతారామచంద్రస్వామి కల్యాణం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో బండి సంజయ్ దంపతులు పాల్గొననున్నారు.సీతారాముల కల్యాణాన్ని దర్శించేందుకు భారీగా తరలిరావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. భక్తులందరికీ సౌకర్యవంతంగా దర్శనం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు మొలంగూర్ వాసులు వినతి

మొదటి పేజీ తరువాయి



తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు మోరే గణేష్, అధికార ప్రతినిధి భాను బాబు మాట్లాడుతూ మొలంగూర్ ఖిల్లా చారిత్రక, సాంస్కృతిక సంపదతో నిండిన కట్టడమని వివరించారు. ఖిల్లాలో హిందూ, ముస్లిం ప్రార్థనా మందిరాలు, కోనేరులు, దూద్ బావి, అఖండ దీపం, దుర్గా ఫిరంగులు వంటి అనేక విశేషాలు ఉన్నాయని, ఇవి పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యం కలిగినవని తెలిపారు. సరైన ప్రణాళికతో అభివృద్ధి చేస్తే మొలంగూర్ రాష్ట్ర స్థాయి పర్యాటక కేంద్రంగా ఎదిగే అవకాశముందని పేర్కొన్నారు

## చిన్న మార్పు జీవితాన్ని పెద్దగా మార్చగాలదు

**గొల్లపెల్లి మర్చి 26 ప్రజాజ్యోతి** గొల్లపెల్లి మండల్ వెంగాళాపూర్ పెద్దమ్మ గుడి సమీపంలో నాటక ప్రదర్శన చేసిన విద్యార్థిని విద్యార్థులు చదువుకునే వయసులో వున్నా విద్యార్థులు యూట్యూబ్ లాంటి ప్లాట్ పార్మల కోసం చిన్న చిన్న షార్ట్ ఫిల్మ్ చేయడం మంచి ఆలోచానా ఇది వాళ్లలో సృజనాత్మకత కమ్యూనికేషన్ స్కిల్స్ టీమ్ వర్క్ పెంచుతుంది కానీ అది చదువుతోపాటు సరిగ్గా బ్యాలెన్స్ చేయాలి

# నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించాలి

**కొండగట్టు లిఫ్ట్ ఇరిగేషన్ ను పూర్తి చేయాలి**

**రామడుగు మండలంలో దెబ్బతిన్న రోడ్ల మరమత్తుకు నిధులు మంజూరు చేయాలి**

**నిండు అసెంబ్లీలో చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**గంగాధర మార్చ్ 26:(ప్రజా జ్యోతి)** చొప్పదండి నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసెంబ్లీలో గురువారం ప్రసంగించారు. ఉత్తర తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం లో నీటి సమస్య ఉందని. సమస్యను పరిష్కరించడానికి కొండగట్టు లిఫ్ట్ ఇరిగేషన్ ను పూర్తిచేయాలని కోరారు. లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే కొండగట్టు తో పాటు, పక్కనే ఉన్న జేఎన్టీయూ కళాశాల తో పాటు పలు గ్రామాలకు త్రాగునీటికి ఇబ్బంది ఉండదని సభ దృష్టికి తీసుకువచ్చారు. చొప్పదండి నియోజకవర్గం తో పాటు, వేములవాడ నియోజకవర్గానికి సాగునీరు అందించే నారాయణపూర్ రిజర్వాయర్ నీటితో నింపిన క్రమంలో కట్ట కింద ఉన్న గ్రామస్తులు నిత్యం పాములు, తేళ్లు, విష కీటకాలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కట్ట ఎత్తు పెంచడంతోపాటు, నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి పరిహారం అందజేయాలని, నారాయణపూర్ కుడి కాలువను పూర్తిచేయాలని కోరారు. రామడుగు మండలంలోని మోతే రంగసాయిపల్లి, రుద్రారం గ్రామాల రోడ్డు పూర్తిగా దెబ్బతిందని. చేయాలని కోరారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల ప్రతినిధి, మార్చి 26,(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులను, మందుల లభ్యతను మరియు వైద్య సిబ్బంది హాజరును ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు నాణ్యమైన వైద్య



సేవలు అందాలని, చికిత్స విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది విధిగా సమయపాలన పాటించి ప్రజలకు సేవ చేయాలి.

అనంతరం వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్డీవో నరసింహారావు, డిప్యూటీ డి.ఎం.ఉహెచ్.ఓ జైపాల్ రెడ్డి, తహసిల్దార్, ఎంపీడీవో మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# కేశవపట్నం వారసంత వేలం రూ.4.14,000/- ముగింపు

**శంకరపట్నం: మార్చ్ 26( ప్రజా జ్యోతి)** మండలంలోని కేశవపట్నం గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం నిర్వహించిన వారసంత వేలం ఉత్సాహంగా జరిగింది. ప్రతి సోమవారం నిర్వహించే ఈ వారసంతకు సంబంధించిన హక్కులను చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన బాలయ్య రూ.4,14,000కు దక్కించుకున్నారు. వేలం ప్రక్రియను అధికారులు పారదర్శకంగా నిర్వహించగా, గ్రామస్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. అయితే, వారసంత నిర్వహణలో నిబంధనలు పాట



ించడం లేదని స్థానికులు ఆరోపి స్తున్నారు. ముఖ్యంగా రోడ్డుకు ఇరువైపులా వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేయడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఇప్పటికైనా గ్రామపంచాయతీ కేటాయించిన మార్కెట్ యార్డులోనే వారసంత నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇకపై పరిస్థితి ఎలా ఉంటుందో చూడాల్సి ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాసగోని ప్రభాకర్, గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, గ్రామ కార్యదర్శి నరసయ్య, కారోబార్ సదానందం, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు,

## సైనిక్ పాఠశాలకు ఆర్ఓ ప్లాంట్, టేబుల్లు, కుర్చీల అందజేత



**చొప్పదండి, మార్చి 26 (ప్రజాజ్యోతి):** సిఎస్ఐఆర్ ఇనిషియేటివ్ బయో సైన్సెస్ సంస్థ రు.2 50,000 విలువ గల ఆర్వో ప్లాంట్, రు.1,70,000విలువ గల 40 టేబుల్ లు, 40 ఐరన్ చైర్ లు చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ కు గురువారం అందజేసింది. ప్రతి సంవత్సరం ఎంతో కొంత సామాజిక సేవ ద్వారా విద్యాసంస్థలకు, ఓల్డ్ ఏజ్ హోమ్స్ కి, క్యాన్సర్ పేషంట్లకు చేయూత అందించడమే లక్ష్యమని సంస్థ తెలిపింది. మేనేజర్ రెగ్యులేటరీ ఆర్. ప్రసాద్ బాబు, సర్వీస్ లీగల్ ఫెయిర్ జి. శ్యామ్ శంకర్, ఫీల్డ్ డెవలప్మెంట్ లీడర్ డి. అవినాష్ ,పాఠశాల ప్రిన్సిపల్ వి.లింగయ్య, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రమోద్ రాజ్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతార సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల అసోసియేషన్ నూతన కార్యవర్గానికి సన్మానం

**ధర్మారం మార్చి26(ప్రజా జ్యోతి న్యూస్):** నందిమేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదుల అసోసియేషన్ ఎన్నికలు గురువారం కోర్టు ఆవరణలో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గడ్డం లింగా రెడ్డి ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా ఈదుల ప్రదీప్ రెడ్డి,జనరల్ సెక్రటరీగా బొట్ల లక్ష్మీనర్సయ్య, జాయింట్ సెక్రటరీగా ఆకారి రాజేశం, కోశాధికారిగా నూనే సత్యనారాయణ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా భీమారపు సంపత్ ఎన్నికయ్యారు. వారిని తోటి న్యాయవాదుల శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## గంభీరావుపేట తహశీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై పట్టింపు ఏది?

**గంభీరావుపేట మార్చి 26 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలంలో సమాచార హక్కు చట్టంపై పట్టింపు లేదని మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు గురువారం మాట్లాడుతూ,




గంభీరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో పౌరులకు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవడానికి సంప్రదించాల్సిన సమాచార అధికారులు, సహాయ సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి పేర్లు , హోదా , ఫోన్ నంబర్ల ను తెలిపే బోర్డు ఖాళీగా ఉంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల పౌరులకు శాపంగా మారింది. కార్యాలయ ఆవరణలో ఉన్న సమాచార బోర్డుపై అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు లేకపోవడంప తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

**నిబంధనల ఉల్లంఘన,**

ఈ సందర్భంగా "సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి మరియు అప్పీలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నంబర్లు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి. కానీ గంభీరావుపేట తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న బోర్డుపై కేవలం హోదాలు మాత్రమే రాసి, పేర్లు మరియు నంబర్లు ఉండాల్సిన చోట ఖాళీగా వదిలేశారు. ఇది అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అని అన్నారు.

## గంగారం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం




**కరీంనగర్ టౌన్,మార్చి 26( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం గంగారం గ్రామంలో ఆదర్శ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ కరివేద సదాశివ రెడ్డి స్మారకార్థం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గంగారం గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్యుల సలహాలు పొందారు. ఆదర్శ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు, సిబ్బంది శిబిరంలో సేవలు అందించారు. సుమారు 500 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కరివేద సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## కురిక్యాల వరద కాలువకు చేరిన నీరు

**హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు.**



**గంగాధర మార్చ్ 26:(ప్రజా జ్యోతి)** రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని గాయత్రి పంప్ హౌస్ నుండి వరద కాలువకు నీటినీ గురువారం ఉదయం విడుదల చేశారు. పంపు హౌస్ నీరు గంగాధర మండలం కుర్రిక్యాల వరద కాలువకు సాయంత్రం చేరుకోగా పలువురు కాంగ్రెస్ నేతలు మరియు రైతులు నీటికి పూజలు చేసి స్వాగతం పలికారు. ఈ నీటిని విడుదల చేసేందుకు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హైదరాబాద్లో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డినీ కోరగా ఆయన నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల పై ఎమ్మెల్యే సత్యం కు ఉన్న మక్కువ పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు ఫోరం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, మాజి సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, సర్పంచులు రేండ్ల శ్రీనివాస్, రామిడి రాజిరెడ్డి,బీర్ల ఆనందం, పడాల భాగ్యలక్ష్మి రాజన్న, కాడరి రేణుకా కనకయ్య,గునుకొండ బాబు,లింగాల లింగయ్య, శ్రీనివాస్,దానే అనసూర్య ఒదేలు, లావణ్య తిరుపతి, బాబ లక్ష్మి మధు, కవిత మల్లేశం,దుబ్బాసి బుచ్చయ్య,మేర్జ కొండయ్య,మ్యాక వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి మొబైల్ ఫోన్ అప్పగింత



**గంభీరావుపేట మార్చ్ 26 (ప్రజా జ్యోతి):**

గంభీరావు పేట మండల కేంద్రాశీ దోశలగూడెం కాలనీకి చెందిన మద్దెల అనిల్ కుమార్, గత కొద్ది రోజుల క్రితం తన మొబైల్ ఫోన్ ఎక్కడో పోగొట్టుకుని గంభీరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై పి . అనిల్ కుమార్ సీఐఆర్ఎఫ్ ద్వారా తన మొబైల్ ఫోన్ ని గుర్తించి బాధితుడికి గురువారం రోజున మొబైల్ ఫోన్ అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై పి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఎవరైనా తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లయితే సి ఈ ఐ ఆర్ యాప్ ద్వారా సులువుగా గుర్తించవచ్చని ఇట్టి సేవలును వినియోగించి కోగలారని ప్రజలును ఎస్సై కోరారు.

## సతీష్ దావన్ స్పేస్ సెంటర్ సందర్శన



**వేములవాడ,మార్చ్,26:ప్రజాజ్యోతి.**

అగస్త్య ఫౌండేషన్ మరియు ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇండియా కా మూన్షాట్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న59మందివిద్యార్థులు ఆంధ్రప్రదేశ్లోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ సం దర్శనకు ఎంపిక కాగా అట్టి విద్యార్థుల్లోభాగంగావేములవాడ పట్టణంలోని పీఎం శ్రీ గర్ల్సఉన్నత పాఠశాలనుండినలుగురువిద్యార్థులు ఎం చరణ్ తేజ ,ఎస్ శివ తేజ,రవితేజ ,జీమణిశంకర్ ,గైడ్ టీచర్శ్రీమతిచక్రపాణిఅరుంధతి,ఆధ్వర్యంలో గురువారం రోజున సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ను సందర్శించారు ఈ పర్యటనలో వారుఅంతరిక్షపరిశోధనసాంకేతిక పురోగతిని ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. విద్యార్థులు శ్రీహరికోటకు ఎంపికై స్పేస్ సెంటర్ సందర్శనకు వెళ్ళినందుకుగాను జిల్లా విద్యాధికారి డాక్టర్ శ్రీ జగన్మోహన్ రెడ్డి గారుజిల్లా సైన్స్ అధికారి శ్రీ దేవయ్య గారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బన్నాజి గారు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను గైడ్ టీచర్ ను అభినందించారు.

## జిల్లాస్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలకు ఎంపిక

**చొప్పదండి, మార్చి 26 (ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ల కొరకు అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ లో జరిగే జిల్లాస్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలలో పాల్గొనే చొప్పదండి మండల విద్యార్థుల వివరాలను మండల విద్యాధికారి పి. మోహన్ ప్రకటించారు. ఎండి.ఇమ్రాన్ (ఎం.పీ.పీ ఎస్ పెద్దకుర్మపల్లి), ఎండి.అష్రఫ్, ఏ. మనీష్, కే. శివ ప్రణయ్ (ఎంపీపీ ఎస్ గర్ల్స్ చొప్పదండి), వి. శ్రీనిధి (ఎంపీపీ ఎస్ బాయ్స్ చొప్పదండి )మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలలో పాల్గొనే విద్యార్థులు మండల సెక్రటరీ( జడ్పీహెచ్ఎస్ బాయ్స్ చొప్పదండి ఫిజికల్ డైరెక్టర్) కే. కృష్ణను సంప్రదించాలని కోరారు.

## ద్వారక యాదవ సంఘం ఏకగ్రీవ ఎన్నిక...



**కొనరావుపేట, మార్చి. 26(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలం లోని గొల్లపల్లి కొలనూరు గ్రామంలో ద్వారక యాదవ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మామిళ్ళ ముత్యం రాజు, గౌరవ అధ్యక్షులు బొజ్జం మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా ఏష బక్కయ్య,క్యాషియర్ బొజ్జం బాల లింగం, ఉపాధ్యక్షులు ఏష అంజయ్య,ఎన్నుకోగా కార్యవర్గ సభ్యులుగా రాజయ్య, మల్లేశం ,మోహన్, ప్రసాద్, తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి అభినందనలు తెలుపుతూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## వేములవాడ రూరల్ ప్రాంతం లోగ్రౌండ్ లెవెల్ వాటర్ని కాపాడాలి

## వేములవాడ రూరల్ బిజెపి మండలాధ్యక్షుడు పరమేష్



**వేములవాడ,మార్చ్,26:ప్రజాజ్యోతి.**

ఈ సందర్భంగా బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ ఈనెల 17న మండలంలో పలు సమస్యలపై ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వగా ఇప్పటివరకు వాటికి స్పందించని ఎమ్మార్వో గారి చిత్తశుద్ధిని వారు ప్రశ్నించారు. రూరల్ ప్రాంతంలోని జయవరం నుండి బొల్లారం గ్రామాల పరిధిలోని మూలవాగు నుండి ఇసుక తీయడం వల్ల నీరు అడగండి ఇక్కడి రైతులకు వ్యవసాయానికి నీరు లేక బాధపడుతుంటే అధికార యంత్రాంగం మాత్రం ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే విధంగా పనిచేస్తుందని వారు విమర్శించారు. మరి మండలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య ఎంత ఇప్పటివరకు ఎన్ని పూర్తయ్యాయి ఇందిరమ్మ ఇండ్ల పేరు చెప్పుకొని మూలవాగు నుండి ఎన్ని క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలించారని వారు ప్రశ్నించారు. జెసిబి లు పెట్టి టిప్పర్లతో ఇసుకను తరలించడం ద్వారా ఇక్కడి భూగర్భ జలాలు అడుగంటి రైతులు సాగునీరు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని. మూల వాగుపై నిర్మించిన బ్రిడ్జిలకు సమీపంలో ఇసుక రీచ్ లు ఏర్పాటు చేయడం వల్ల వాటి పిల్లర్లు తేలాయని ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణమే ఇక్కడనుండి ఈ ఇసుక రీచ్ లను వేరే ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. ఇదే మూలవాగుపై గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనాలోచితంగా నిర్మించిన చెక్ డాములను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసి వాటి నిర్మాణాన్ని పూర్తి చేయకపోవడం వల్ల వచ్చే వర్షాకాలంలో వచ్చే వరదల వల్ల దానిని ఆనుకొని ఉన్న పంట పొలాలకు నష్టం జరిగే పరిస్థితి ఉన్నందున ప్రభుత్వం వెంటనే వాటి నిర్మాణాన్ని పూర్తిచేసి రైతులకు నష్టం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. గత మున్సిపల్ ఎలక్షన్ లో మల్లారం రోడ్డు లో బ్రిడ్జి నిర్మించామని ఎమ్మెల్యే గారు ప్రచారం చేయగా మరి ఆ బ్రిడ్జి కనెక్టింగ్ రోడ్డు నిర్మించడం మర్చిపోయారు ఈ బ్రిడ్జి పైనుండి టిప్పర్లు ద్వారా ఇసుకను తరలించడంతో ఈ ప్రాంతం గుండా వెళ్లే ప్రయాణికులకు కంటి సమస్యలు రోడ్డు గుంతల వల్ల శరీర సమస్యలు వస్తున్నాయని వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట సర్పంచ్ జంక మధు నమిలి గుండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ మండల ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ మండల కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ వార్డ్ మెంబర్ మనోజ్ బూత్ అధ్యక్షులు కల్లెట్ల నరేష్ ఆడేపు విజయ్ సీనియర్ నాయకులు మారాజు దిలీప్ బండారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణమ్మ ఫౌండేషన్కు 100 కేజీల బియ్యం వితరణ

## సేవా భావాన్ని చాటుతున్న కోడం విష్ణు



**ముస్తాబాద్, మార్చి 26( ప్రజా జ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో స్థాపించి అన్నార్తులకు సేవలందిస్తున్న అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ కు స్థానిక ధనలక్ష్మి రైస్ మిల్ యజమాని కోడం విష్ణు 100 కేజీల బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడెం గ్రామంలో ఆహారం కోసం అలమటిస్తున్న అన్నార్తుల ఆకలి తీర్చడానికి స్థాపించినటువంటి అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ కు తన వంతుగా ప్రతినెల 100 కేజీల బియ్యాన్ని ఇచ్చి తాను కూడా ఈ సేవా కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు అవకాశం లభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అన్నార్తుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా చేస్తున్న ఈ సేవా కార్యక్రమం ఇతరులకు కూడా ప్రేరణగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇలా బియ్యాన్ని అందించడం వలన అవసరమైన వారికి భోజనం అందేలా చేస్తున్న కోడం విష్ణు కి అన్నపూర్ణ ఫౌండేషన్ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందించడమే కాకుండా ఇతరులు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ప్రేరణ పొందుతారని అన్నారు.

## 10 నెలలుగా అందని మజూరీ: సిద్దిపేట రేంజ్ కార్యాలయం వద్ద బీడీ టెకేదార్ల భారీ నిరసన

**వేతనాలు చెల్లించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం: అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల దశరథం హెచ్చరిక**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి 26 (ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బీడీ కార్మికుల కష్టార్జితాన్ని ఠాకూర్, సౌదీకర్ కంపెనీల యాజమాన్యాలు ఎగ్గొట్టడాన్ని నిరసిస్తూ బీడీ టెకేదారులు రణభేరి మోగించారు. గత 10 నెలలుగా రెక్కలు ముక్కలు చేసుకుని బీడీలు చుట్టిన వేలాది మంది కార్మికులకు మజూరీ డబ్బులు చెల్లించకపోవడంతో, బుధవారం సిద్దిపేట రేంజ్ కార్యాలయం వద్ద బీడీ టెకేదార్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్రిక్త పరిస్థితుల నడుమ ధర్నా నిర్వహించారు. కార్మికుల గోడును వినేందుకు సిద్దిపేట రేంజ్ అధికారి కనీసం అందుబాటులో లేకపోవడంపై నేతలు తీవ్రంగా మండిపడ్డారు. "ముందస్తుగా ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి, మా సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నామని తెలిపినప్పటికీ అధికారి మొహం చాటేయడం అత్యంత దురదృష్టకరం" అని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కార్మికుల ఆకలి కేకలను పట్టించుకోకపోవడం ఏంటని వారు నిలదీశారు. ఈ సందర్భంగా బీడీ టెకేదార్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల దశరథం, ప్రధాన కార్యదర్శి బొల్లి రాజు మాట్లాడుతూ.. 10 నెలలుగా వేతనాలు అందక కార్మికులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే జిల్లా లేబర్ ఆఫీసర్కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా యంత్రాంగంలో చలనం లేదని వారు విమర్శించారు.తక్షణమే కార్మికుల అకౌంట్లలో డబ్బులు జమ చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ను వారు కోరారు. యజమాన్యాలు, అధికారులు మొండివైఖరి వీడకపోతే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో తంగలపల్లి, సిరిసిల్ల కు చెందిన టెకేదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాజమాన్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# సమన్వయంతో డ్రగ్స్ నియంత్రించాలి

**మానసిక సమస్యలు ఉన్న వారికి 14416 ద్వారా టెలీ మానస్ 24ని7 అందుబాటులో**

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపైహాసమీక్షించిన కలెక్టర్**





రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి – 25 (ప్రజాజ్యోతి)

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో

డ్రగ్స్ ను నియంత్రించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోహాసంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.

జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.హా

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్హా సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలనిహాసూచించారు.హా14416 ఆన్లైన్ ద్వారా 24ని7టెలీ మానస్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. మానసికంగా ఇబ్బంది పడే వారికి ఫోన్ ద్వారా కౌన్సెలింగ్ ఇస్తారని తెలిపారు.డ్రగ్స్, మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనిహా ఆదేశించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ షాప్ లలో తనిఖీ చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించాలని, డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స అందించాలనిహాకలెక్టర్ సూచించారు.హాఅటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ రజిత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఈఓ శరత్ కుమార్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, వ్యవసాయ, డ్రగ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్వీఎస్టి తాత్కాలిక అభ్యర్థుల జాబితా విడుదల

చొప్పదండి, మార్చి 26 ( ప్రజాజ్యోతి):

2026- 27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించిన జె ఎన్ వి ఎస్ టి ఎంపిక పరీక్ష గత 2025, డిసెంబర్ 13న నిర్వహించారు. తాత్కాలికంగా ఎంపికైన అభ్యర్థుల జాబితాను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసింది. తాత్కాలికంగా ఎంపికైన విద్యార్థులు అవసరమైన సర్టిఫికెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎన్ వి ఎస్ ఆదేశాల ప్రకారం సర్టిఫికెట్ల పరిశీలన ఏప్రిల్ ఆరవ తేదీ నుండి ప్రారంభమవుతుందని చొప్పదండి నవోదయ ప్రిన్సిపల్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఆధార్, పుట్టిన తేదీ, అప్పర్ ఐడి నెంబర్, స్టడీ సర్టిఫికెట్, కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

## సీసీ రోడ్డు పనికి శంకుస్థాపన



కాల్వ శ్రీరాంపూర్ మార్చి 25 (ప్రజా జ్యోతి)

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. కిష్టంపేట గ్రామంలో. గల నాలుగో వార్డులో. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో .చేపట్టే సిసి రోడ్డు పనులకు. ఎమ్మెల్యే ఆదేశాలతోమాజీ ఎంపీపీ గోప గోనిసారయ్యతో కలిసి సర్పంచ్ .పురుషోత్తం రమ. రవి

లు .గురువారం రోజున శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో .కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జనన వీణ సదయ్య. ఉప సర్పంచ్ కడం మహేష్. కందునూరి శారద .మచ్చ సంపత్. పురుషోత్తం అనిత .కాసగోని కొమురయ్య .తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం శాలువాతో సన్మానించిన గ్రామస్తులు



వేములవాడ,మార్చ్,26:ప్రజాజ్యోతి.

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన వికుర్తి లక్ష్మీనారాయణకు "ఉత్తమ ఉపాధ్యాయ ఉగాది పురస్కారం" లభించింది. తెలంగాణ సాహితి కళా సేవా సమితి, హైదరాబాద్ ఆధ్వర్యంలో అందించిన ఈ పురస్కారాన్ని పురస్కరించుకుని గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, యువకులు మంగళవారం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయన విద్యా సేవలను ప్రశంసిస్తూ, విద్యార్థుల అభివృద్ధికి చేసిన కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ మాజీ డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ ఉప సర్పంచ్ నల్ల సతీష్ రెడ్డి, గుడిసె అనిల్ కుమార్,వికుర్తి సాయి బాబు,అన్నాడీ జనార్దన్ రెడ్డి, గుడిసె పురుషోత్తం, దాసు,గుడిసె తిరుపతి, వాసు, అనిల్ రెడ్డి, అన్నడి సతీష్ రెడ్డి, రెడ్డి విజయ్ రెడ్డి,గుడిసె నరేష్, మిట్టపల్లి రాజిరెడ్డి,చందనం నరేష్,తదితరులు పాల్గొన్నారు

## తహసిల్దారును సన్మానించిన వార్డెన్

కాల్వ శ్రీరాంపూర్ మార్చి 25 (ప్రజా జ్యోతి)



కాల్వ శ్రీరాంపూర్ మండల నూతన తహసిల్దార్ గా వచ్చిన .రాపల్లి రాములును. వార్డెన్ సత్యనారాయణ తమ సిబ్బందితో. గురువారం రోజున. మర్యాదపూర్వకంగా కలిసి.శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈయన వెంట సిబ్బంది శ్రీనివాస్ .తదితరులు ఉన్నారు.

## విద్యతో పాటు. అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి

కాల్వ శ్రీరాంపూర్ మార్చి 25 (ప్రజా జ్యోతి)

విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా విద్యాధికారి శారదలు విద్యార్థులకు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .పెగడపల్లి గ్రామంలో. గల. ఫైన్ ఫైన్ పాఠశాలలో.కరస్పాండెంట్ న సిర్. ఆధ్వర్యంలో గురువారం రోజున ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని... ఘనంగా నిర్వహించారు... విద్యార్థులు చేసిన. పలు తినుబండారాలను. గ్రామస్తులు. భుజించి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పలువురుని శాలువలతో. ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. ఎంఈఓ సిరిమల మహేష్. సర్పంచ్ లు.ఆరెల్లి. రమేష్. మోహన్. విద్యార్థినీ. విద్యార్థులు .వారి తల్లిదండ్రులు .తదితరులు పాల్గొన్నారు.



# సాయిమణికంఠ స్కూల్ 23వ జోష్ వార్షికోత్సవ వేడుకలు

**- సంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు అలరించాయి.**

ధర్మారం, మార్చి 26 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లిదండ్రులు పిల్లల చదువుపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సాధించాలని జిల్లా విద్యాధికారి గద్వాల శారద అన్నారు. ధర్మారం మండలం బొమ్మరెడ్డిపల్లి మహేశ్వర ఫంక్షన్ హాల్ లో ధర్మారం సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్ 23వ జోష్ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి డీఈవో శారద ముఖ్యఅతిథిగా హాజరై,పాఠశాల కరస్పాండెంట్ జైన రమాదేవి, డైరెక్టర్ జైన సురేష్,మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ లతో కలిసి జిల్లా విద్యాధికారి గద్వాల శారద జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రవర్తన, క్రమశిక్షణపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు.సాయి మణికంఠ విద్యార్థులు ఆరుగురు నవోదయకు ఎంపిక కావడం అభినందనీయమని కొనియాడారు. ఎంఈవో పోతు ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మొబైల్ ఫోన్లను వీలైనంత దూరంగా ఉంచాలని, అతిగారావం చేయవద్దని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ జైన రమాదేవి, మేనేజింగ్ డైరెక్టర్ జైన సురేష్ మాట్లాడుతూ.. 2003లో 150 మందితో ప్రారంభమైన సాయి మణికంఠ మోడ్రన్ స్కూల్ నేడు దాదాపు 1600 మంది విద్యార్థులకు చేరుకోవడం గర్వంగా ఉందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం





నుండి ఐఐటీ ఫౌండేషన్ ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.అనంతరం పాఠశాల విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డికి మద్దతుగా ఏఎంసీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి రాజీనామా

**ఎండపల్లి, మార్చి 26,ప్రజా జ్యోతి**



మాజీమంత్రి ,తాటిపర్తి జీవన్ రెడ్డి కి మద్దతుగా ఉమ్మడి వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి రాజీనామా చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గడిచిన నాలుగు శబ్దాలకు పైగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పాటుపడడంలో ప్రత్యేకించి,జగిత్యాల శాసనసభ నియోజకవర్గంలో పార్టీ బలేపేతంతో పాటు ఐక్యంగా నిలబెట్టుటకు పాటుపడిన మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటిపర్తి జీవన్ రెడ్డి పట్ల, వివక్షతతో వారి గౌరవానికి భంగం వాటిల్లే విధంగా, వారిని మానసిక క్షోభకు గురి చేస్తున్న పరిస్థితులలో, వారు కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం విదితమే, కాగా వారికి మద్దతుగా జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజక వర్గం,ఉమ్మడి వెల్గటూర్ మండల ఏఎంసీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పదవికి ,కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు,అలాగే తమ రాజీనామా లేఖను వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులకు పంపించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ,

## చిన్న మార్పు జీవితాన్ని పెద్దగా మార్చగాలదు

**గొల్లపెల్లి మర్చి 26 ప్రజాజ్యోతి**



గొల్లపెల్లి మండల్ వెంగాళాపూర్ పెద్దమ్మ గుడి సమీపంలో నాటక ప్రదర్శన చేసిన విద్యార్థిని విద్యార్థులు చదువుకునే వయసులో వున్నా విద్యార్థులు యూట్యూబ్ లాంటి ప్లాట్ పార్మల కోసం చిన్న చిన్న షార్ట్ ఫిల్మ్ చేయడం మంచి ఆలోచానా ఇది వాళ్లలో సృజనాత్మకత కమ్యూనికేషన్ స్కిల్స్ టీమ్ వర్క్ పెంచుతుంది కానీ అది చదువుతోపాటు సరిగ్గా బ్యాలెన్స్ చేయాలి

## వైభవోపేతంగా శ్రీరామ కథ పారాయణం

**రాయికల్, మార్చి 26 (ప్రజా జ్యోతి)**



రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గల దుర్గామాత మండపంలో బుధవారం రాత్రి తెలుగు తేజం అవార్డు గ్రహీత కనికరపు వీరస్వామి ఆధ్వర్యంలో శ్రీరామ కథ పారాయణం వైభవోపేతంగా నిర్వహించారు.ముందుగా గ్రామ సర్పంచ్ దిండిగాల గంగు-రామస్వామి గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీరామ కథ పారాయణాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన నట సామ్రాట్ అవార్డు గ్రహీత బొమ్మిడి నరేష్ పాల్గొని శ్రీరామ కథ పారాయణం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... శ్రీరామ కథ పారాయణం అత్యంత పుణ్యప్రదమైనదని,మనసు ప్రశాంతతను, ఆత్మవిశ్వాసాన్ని,ధర్మ మార్గంలో నడిపే శక్తిని ఇస్తుందని ప్రబోధించారు.రామాయణాన్ని పారాయణం చేయడం వల్ల కష్టాలు తొలగిపోయి కార్యసిద్ధి కలుగుతుందని, పాపాలు నశించి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కారణజన్ముడు తులసీదాస్ జన్మవిధానాన్ని చక్కగా వివరించారు.జగిత్యాల, అల్లీపూర్,ఉప్పుమడుగు భజన మండలి ఆధ్వర్యంలో భక్త గాన కచేరి నిర్వహించగా గ్రామస్తులు వినితరించి తన్మయులయ్యారు. అనంతరం నిర్వాహకులు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని, నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుంపల నర్సారెడ్డి,వార్డు సభ్యులు చెట్లపెల్లి అంజన్న,తోట్లె రాజరెడ్డి,దొమ్మటి లావణ్య,నాయకులు,గ్రామస్తులు,భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాలకు బీరువా వితరణ

**ఎండపల్లి, మార్చి 26, ప్రజా జ్యోతి**



మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన యువ నాయకులు, సేవాపరులు బుర్ర విజయ్ తన తండ్రి కీర్తిశేషులు బుర్ర శంకరయ్య జ్ఞాపకార్థం ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి సమక్షంలో పదివేల విలువగల బీరువాను వితరణ చేశారు, ఈ బీరువాను పాఠశాల కార్యాలయ రికార్డులు విద్యార్థులకు సంబంధించిన బోధన అభ్యసన కృత్యాలు భద్రపరిచే నిమిత్తం అందించినట్లు తెలిపారు, ఈ సందర్భంగా బుర్ర విజయ్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల గుల్లకోట విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రైవేటు పాఠశాలకు దీటుగా ఎంతో గొప్పగా అభివృద్ధి చేస్తున్నారని ఉపాధ్యాయ బృందం అంకితభావంతో పని చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రమాదేవి మాలతి నరేష్ కుమార్ కృష్ణారెడ్డి ప్రశాంత్ శ్రీలత, పూర్వ ప్రాథమిక శిక్షకురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ నిషేధానికి ముందడుగు

**- రామాజీపేటలో స్టీల్ ప్లేట్ల విరాళం**

**రాయికల్, మార్చి 26 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో 1994లో స్థాపించబడిన శ్రీ వేంకట సాయి సేవా సమితి సభ్యులు పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రజల ఆరోగ్యం కాపాడాలనే సదుద్దేశంతో, గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమానికి ఉపయోగపడే విధంగా సుమారు రూ.20,000 విలువగల 250 స్టీల్ ప్లేట్లను ఆలయ కమిటీకి బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, ఆరోగ్యానికి కలిగే నష్టాలను గుర్తించి ఇలాంటి చర్యలు తీసుకోవడం అవసరమని తెలిపారు. గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని పర్యావరణ హిత కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకట సాయి సేవా సమితి సభ్యులు అంబల్ల రాంరెడ్డి, దశమందం రాంరెడ్డి, దశమందం లక్ష్మణ్, వట్టిమల్ల రాజసాగర్, సంద భూమ నరసయ్య, బద్దినపల్లి లింగం, చింతలూరి కమలాకర్, కొల్లూరి నర్సయ్య, అయిత కళాధర్, గడ్డం మల్లారెడ్డి, ఆలయ కమిటీ



అధ్యక్షులు కోల రాజు, గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వాసరి రవి, మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు, దుగ్యాల రాజేశ్వర్ రావు, అయిండ్లని గంగారెడ్డి, గుజ్జుల కిరణ్ రెడ్డి, దుగ్యాల రమాపతి రావు, సూర విజయ్, ఏనుగంటి పెద్ద లింబయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్కీడ్రా పేరుతో మోసం చేసి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

**మోసపూరిత ప్రకటనల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,**

**ధర్మపురి సిఐ, ఎ.రాంనర్సింహ రెడ్డి,**

**ఎండపల్లి,/ వెల్గటూర్,మార్చి 26,ప్రజా జ్యోతి**

ఎలాంటి అనుమతి లేకుండా లక్కీ డ్రా పేరుతో ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు.చేసినట్లు ధర్మపురి సి ఐ,ఎ .రాంనర్సింహ రెడ్డి తెలిపారు ,వెల్గటూర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ధర్మపురి సిఐ ఎ. రాంనర్సింహారెడ్డి మాట్లాడుతూ ధర్మారం మండలానికి చెందిన కట్ట రమేష్, కళ్ళెం నరేందర్ అను వ్యక్తులు మా అవసరం మీ అదృష్టం అనే పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా లక్కీ డ్రా నిర్వహిస్తూ, అందులో గెలిచిన విజేతలకు పలు బహుమతులు అని ప్రకటిస్తూ ప్రజలకు మాయమాటలు చెప్పి, ప్రజల దగ్గర నుంచి ఒక్కో కూపన్ రూ.1116 వసూలు చేసి ప్రజలను మోసం చేస్తున్నారనే సమాచారం మేరకు వారిని పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిశీచనైనది. ఈ సందర్భంగా లక్కీ డ్రా నిర్వహించి, ప్రజల నుండి మోసపూరితంగా డబ్బులు వసూలు చేస్తే వారిపై చట్టరిత్య కఠిన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు, మోసపూరిత ప్రకటనల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు,ఈ సమావేశం లో సిసిఎస్ సిఐ ఎం. శ్రీనివాస్, వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాయత్రి బ్యాంకు ఆధ్వర్యంలో ప్రమాద భీమా చెక్కు అందజేత

**రాయికల్, మార్చి 26 (ప్రజా జ్యోతి)**

రాయికల్ గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, రాయికల్ శాఖలో నిర్వహించిన కార్యక్రమంలో బ్యాంకు ఖాతాదారురాలు అల్లకొండ జమున ప్రమాదవశాత్తు మరణించడంతో, గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా లభించే ప్రమాద భీమా సౌకర్యం కింద నామిని అయిన అల్లకొండ సుధాకర్ (కుమారుడు)కు రూ.1 లక్షల చెక్కును రాయికల్ ఎస్.ఐ. సి.హెచ్. సుధీర్ రావు చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ ఎస్. మధు, సీనియర్ ఆఫీసర్ జి. రాము, జూనియర్ ఆఫీసర్ ఎమ్.ఏ. ఆసీఫుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. సుధీర్ రావు మాట్లాడుతూ మధ్యతరగతి వ్యాపారులు, ఉద్యోగ వర్గాలకు గాయత్రి బ్యాంకు రుణ సేవలు అందిస్తూ, నామమాత్రపు చార్జీలతో ప్రమాద భీమా కల్పించడం ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు భరోసా కల్పిస్తోందని తెలిపారు. అదేవిధంగా, 24 గంటలపాటు ఏటీఎం సేవల ద్వారా రాయికల్ మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీర్చుతున్నట్లు చెప్పారు.బ్రాంచి మేనేజర్ ఎస్. మధు మాట్లాడుతూ మైక్రో ఏటీఎం, ఏఈపీఎస్



సేవల ద్వారా వినియోగదారులకు సులభంగా నగదు లావాదేవీలు నిర్వహించే అవకాశముందని పేర్కొన్నారు. ఈ-కేవైసీ విధానంతో ఖాతాల ప్రారంభం, తక్కువ వడ్డీ రేట్లతో బంగారు ఆభరణాలపై రుణాలు, రైతులకు వ్యవసాయ రుణాలు అందిస్తున్నామని తెలిపారు. గ్రామానికి చేరువగా బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కస్టమర్ సర్వీస్ పాయింట్ల ద్వారా బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించినట్లు చెప్పారు.

అలాగే, సేవింగ్ ఖాతాల ప్రారంభానికి అవసరమైన ఫోటోలు, జిరాక్స్ ప్రతులను బ్యాంకులోనే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపార అభివృద్ధి కోసం వ్యాపారులకు రుణాలు, కిసాన్ వికాస్ పత్రాలు, పోస్టాఫీస్ డిపాజిట్లపై కూడా రుణ సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు.

వినియోగదారులు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు.

## శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

సారంగాపూర్, మార్చి 26, (ప్రజా జ్యోతి):

స్థానిక శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలోని రామాలయం వద్ద శుక్రవారం రోజున శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, అనంతరం నిర్ణయించిన శుభ ముహూర్తంలో సీతారాముల కళ్యాణ వేడుకను శాస్త్రోక్తంగా జరపనున్నారు.ఈ పవిత్ర కళ్యాణ మహోత్సవానికి పెంబట్ల, కోనాపూర్, పోచంపేట గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు.